**NATIONAL SRVICE SCHEME**

**REPORT On "WORLD AIDS DAY AWARENESS CAMPING PROGRAMME".**

NAME OF THE UNIVERSITY/COLLEGE : GOVERNMENT DEGREE COLLEGE, PORUMAMILLA.

NAME OF THE PRINCIPAL: Sri.R.ADINARAYANA REDDY

Name &Date of the Event: **"WORLD AIDS DAY AWARENESS CAMPING PROGRAMME".**

01.12.2019

Theme: " ENDING THE HIV/AIDS EPIDEMIC:COMMUNITY BY COMMUNITY"/COMMUNITIES MAKE THE DIFFERENCE.

Organized by: NSS & NCC UNITS,GDC PORUMAMILLA.

Program Officer. : Sri.N.B.SivaRami Reddy,

No. of Students participated : 35 (NSS VOLUNTEERS& NCC CADETS)

**************************************************

On the occasion of "**"WORLD AIDS DAY AWARENESS CAMPING PROGRAMME". On 01 December 2019** The GOVT.DEGREECollege Porumamilla NSS Unit &NCC Unit Conducted A rally at Porumamilla town.The rally is started from GDC Porumamilla headed by our beloved principal Sri.R.Adinarayana Reddy garu and followed by NCC Co-ordnator Sri.K.A.JAMAL BASHA, NSS Programme Officer Sri.N.B.Sivarami Reddy, other teaching staff members,NCC Cadets and NSS Volunteers.The rally is going via Kammavaripalli, AMBEDKAR circle, Busstand and return to AMBEDKAR Circle and formed a HUMAN chain.The NCC Cadets &NSS Volunteers gave HIV/AIDS Awareness slogans throughout the rally. After completion of the rally a meeting conducted in our college under the headed by our principal and delivered valuable speech. At the end of the programme snacs were distributed to the students and staff.


WORLD AIDS DAY
DECEMBER, 1
- NCC & NSS UNITS
GOVT. DEGREE COLLEGE, PORUMAMILLA


WORLD AIDS DAY
DECEMBER, 1
- NCC & NSS UNITS
GOVT. DEGREE COLLEGE, PORUMAMILLA


WORLD AIDS DAY
DECEMBER, 1


WORLD AIDS DAY
DECEMBER, 1





ఈనాడు
epaper.eenadu.net

# అవగాహనతోనే ఎయిడ్స్ నివారణ





పోరుమామిళ్ల: ర్యాలీ చేస్తున్న డిగ్రీకళాశాల విద్యార్థులు... బద్వేలు : ప్రదర్శన నిర్వహిస్తున్న వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, సిబ్బంది

**పోరుమామిళ్ల, న్యూస్‌టుడే:** ఎయిడ్స్‌పై ప్రతి ఒక్కరికీ అవగాహన అవసరమని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ఆదినారాయణరెడ్డి తెలిపారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థుల ఆధ్వర్యంలో ఎయిడ్స్ నివారణ దినం సందర్భంగా ఆదివారం ర్యాలీ నిర్వహించారు. కళాశాల నుంచి గాంధీ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్ సమన్వయకర్తలు జమాల్ బాషా, శివరామిరెడ్డి, అధ్యాపకులు పాల్గొన్నారు.

◆ టేకూరుపేట ప్రాథమిక ఆరోగ్యకేంద్రం సిబ్బంది ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. స్థానిక వైద్యవిధాన పరిషత్తు ఆసుపత్రి నుంచి గాంధీ విగ్రహం వరకు ర్యాలీ చేపట్టారు. కార్యక్రమంలో ఆరోగ్యవిద్యాధికారి వెంకటేశ్వర్లు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

**బద్వేలు :** ఎయిడ్స్ బాధితులు క్రమం తప్పకుండా మందులు వాడాలని వైద్యఆరోగ్యశాఖ అధికారి చంద్రహాసరెడ్డి, శంభుప్రసాద్ సూచించారు. బద్వేలు పట్టణంలో ఆదివారం నందన సభ అనంతరం పుర వీధుల్లో ప్రదర్శన నిర్వహించారు. ఎయిడ్స్ బారిన పడకుండా జాగ్రత్తలను పాటించాలని ప్రజలకు తెలిపారు. కార్యక్రమంలో వైద్యఆరోగ్య శాఖ కార్యకర్తలు పాల్గొన్నారు.

Date : 02/12/2019 EditionName : ANDHRA PRADESH( KADAPA, BADVEL ) PageNo : Page 01

# ఎయిడ్స్ నిర్మూలనకు ఐక్యంగా కృషిచేద్దాం





బద్వేల్‌లో ఎయిడ్స్‌పై ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు - నర్సాపురంలో ర్యాలీ చేస్తున్న వైద్య ఆరోగ్య సిబ్బంది

బద్వేల్ డిసెంబరు1: ఎయిడ్స్ నిర్మూలనకు ఐక్యంగా కృషి చేయాలని వైద్యాధికారులు పిలుపునిచ్చారు. ఆదివారం ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం పురస్కరించుకుని బద్వేల్ డివిజన్ వ్యాప్తంగా వైద్యసిబ్బంది, కళాశాల విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. పట్టణంలో తొట్టిగారి పల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి చంద్రహాసరెడ్డి ఆధ్వర్యంలో వైద్య ఆరోగ్య సిబ్బంది పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎన్జీఓహోంలో ఎయిడ్స్ వ్యాధి నిర్మూలనపై నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడుతూ ఎయిడ్స్ మహమ్మారిని సమాజం నుంచి సమూలంగా రూపుమాపేందుకు అంతా కలిసికట్టుగా కృషిచేద్దామన్నారు. నివారణ తప్ప చికిత్సలేని ఎయిడ్స్ వ్యాధిపట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలన్నారు.

## నాగభూషణం కళాశాల విద్యార్థుల ర్యాలీ

ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం పురస్కరించుకుని ఎస్ఆర్ఎస్‌బి డిగ్రీ, పీజీ కళాశాలల ఎన్ఎస్ఎస్, ఎన్‌సీసీ విద్యార్థులు ఆదివారం ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా సీమాంక్ ఆస్పత్రిలో రోగులకు పండ్లు బెడ్లు పంపిణీ చేశారు. కళాశాల పరిపాలనాధికారి సాయిక్రిష్ణ మాట్లాడుతూ ప్రజల భాగస్వామ్యంతోనే ఎయిడ్స్ నిర్మూలన సాధ్యమవుతుందన్నారు. కళాశాల విద్యార్థులు ఇలాంటి కార్యక్రమాలు చేయడంవల్ల ప్రజలకు అవగాహన కల్గుతుందని సమాజ అభివృద్ధి కోసం ప్రతిఒక్కరూ కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సత్యనారాయణ, డీపీఎంఓ శంభూప్రసాద్, శ్రీనివాసులు, పినరసింహారెడ్డి, డా. ఎన్ విజయ తదితరులు పాల్గొన్నారు.

## కాశినాయన మండలంలో...

కాశినాయన డిశంబరు1: ఎయిడ్స్ రోగులను చిన్నచూపు చూడరాదని మండల ఆరోగ్య విస్తరణాధికారి బాలయ్య, పబ్లిక్ హెల్త్‌నర్సు పార్వతమ్మ పేర్కొన్నారు. ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందరర్భంగా నర్సాపురంలో వైద్య ఆరోగ్య సిబ్బంది, ఆశ కార్యకర్తలతో కలిసి నిర్వహించిన ర్యాలీలో వారు మాట్లాడుతూ సమాజ భాగస్వామ్యమే ఎయిడ్స్‌కు పరిష్కారమన్నారు. ఎయిడ్స్ రోగులను మనలో ఒకరిగా గుర్తించి ఆదరించాలని కోరారు. ఆరోగ్య పర్యవేక్షకురాలు నాగమణి, వైద్య సిబ్బంది రూపవాణి, జయప్రభ పాల్గొన్నారు.

## పోరుమామిళ్లలో...

పోరుమామిళ్ల, డిసెంబరు 1: ఎయిడ్స్ వ్యాధిని నిర్మూలించాలని, నివారిస్తూ జీవితాన్ని కాపాడుకోవాలని ప్రభుత్వ డిగ్రీకళాశాల ప్రిన్సిపాల్ ఆదినారాయణరెడ్డి అన్నారు. ఆదివారం ప్రపంచ ఎయిడ్స్ నివారణ దినోత్సవం పురస్కరించుకుని పోరుమామిళ్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు, అధ్యాపకులు కళాశాల నుంచి అంబేడ్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించి మానవహారం ఏర్పాటు చేశారు. పోరుమామిళ్లలోని వైద్యవిధాన పరిషత్తు ఆవరణలో వైద్యాధికారి సాధు వెంకటేశ్వర్లు, ఆరోగ్యసిబ్బంది, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు ర్యాలీలు నిర్వహించారు. కార్యక్రమాల్లో ఎన్‌సీసీ కోఆర్డినేటర్ జమాల్‌బాష, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ శివరామిరెడ్డి, అధ్యాపకులు పీరయ్య, సాగర్, నరసయ్య, రవీంద్రబాబు, సురేష్ పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి ABN Mon, 02 December 2019
https://epaper.andhrajyothy.com/c/46415401